క్లుప్తంగా

నేడు కంటి వైద్య శిబిరం

కొండాపురం: మండల పరిధిలోని దత్తాపురం పునరావాస కాలనీలో మంగళవారం ఆరోగ్య శ్రీ పథకం ద్వారా మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకుడు అన్నెం వాసుదేవరెడ్డి సోమవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ వైద్య శిబిరానికి జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రముఖ వైద్యులు స్వరూప రాణి, సర్జన్ డాక్టర్ శివతేజరెడ్డి, సర్జన్ డాక్టర్ హారికరెడ్డి తదితరులతో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి వైద్య శిబిరం ప్రారంభిస్తామన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులోని నడిపూరులో మంగళవారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే డాక్టరు ఎం సుధీర్‌రెడ్డి , మున్సిపల్ చైర్మన్ ఎం హర్షవర్ధన్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జీ ఎం సురేంద్రనాథ్‌రెడ్డిలు ఇంటింటి ప్రచారం చేస్తారని మున్సిపల్ వైస్ చైర్మన్ జేబున్నీసా , వార్డు ఇన్‌చార్జీ యూసోబ్‌లు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు వారి సమస్యలను స్వయంగా ఎమ్మెల్యే తో చెప్పుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

నేడు గోటూరులో ..

వల్లూరు: మండలంలోని గోటూరు గ్రామ సచివాలయం పరిధిలోని గ్రామాలలో, తోల్ల గంగనపల్లె గ్రామ సచివాలయ పరిధిలోని థెరిసా నగర్‌లో మంగళవారం మధ్యాహ్నం 1. 30 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పీ రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొని ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కరించడానికి కృషి చేస్తారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పాఠశాల ఆక్రమణపై చర్యలు తీసుకోండి

వేముల : మండలంలోని కుప్పగుట్టపల్లెలోని ప్రాథమిక పాఠశాల ఆక్రమణకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఎంపీడీఓ విజయరాఘవరెడ్డికి విజ్ఞప్తి చేశారు. సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకట నారాయణతో కలిసి వినతి పత్రం అందించా రు. వారు పాఠశాల నిర్మాణానికి గతంలో గ్రామానికి చెందిన గజ్జెల లింగారెడ్డి, గజ్జెల వెంకటలక్షుమ్మలు స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. అయితే గత కొంతకాలంగా పాఠశాలకు పిల్లలు రాకపోవడంతో మూసి వేశారు. ఈ క్రమంలో పాఠశాలను గజ్జెల రామ్మోహన్‌రెడ్డి ఆక్రమించుకున్నారని.. చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాలలో రెండు గదులు ఉండగా.. ఒక గదిలో 108, 104 వాహన సేవలకు వినియోగించుకుంటున్నారని.. ఒక గదిని పూర్తిగా స్వాధీనం చేసుకుని అందులో పాత సామాన్లు, పనికిరాని వస్తువులను, వ్యవసాయ పనిముట్లను వేసి ఆక్రమించుకున్నారని వారు వివరించారు. స్పందించిన ఎంపీడీఓ చర్యలు తీసుకుంటామని వారికి తెలిపారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి

పులివెందుల టౌన్ : టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్‌లపై ఇస్తున్న ఉచిత శిక్షణను మహిళా యువత సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక శ్రీసత్యసాయి మందిరంలో హైదరాబాద్‌కు చెందిన బ్యాంకర్లు గ్రామీణ , ఔత్సాహికుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ శిక్షణా ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ హాజరై మాట్లాడుతూ 60మంది మహిళా యువతకు 40రోజులపాటు టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్‌పై ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతోందని.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు రుణాలు కూడా మంజూరు చేయిస్తామన్నారు. అనంతరం వరప్రసాద్‌ను సత్యసాయి మందిర ప్రతినిధులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, బీఐఆర్ఈడీ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ రామారావు, సత్యసాయి మందిరం ప్రతినిధులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం



ఓటు అభ్యర్థిస్తున్న కౌన్సిలర్ పార్నపల్లె కిశోర్

పులివెందుల టౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులోని గాంధీనగర్, సియోన్ పురం కాలనీలలో సోమవారం పట్టభద్రుల వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డులోని చెన్నారెడ్డి కాలనీలో ప్రచారం చేశారు. ఈ ప్రచార కార్యక్రమాలలో కౌన్సిలర్లు పార్నపల్లె కిశోర్, సిద్దయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు రామకృష్ణారెడ్డి, చంద్రశేఖరరెడ్డి, రఘునాథరెడ్డి, చాంద్ బాషా, నవీన్‌కుమార్, ఈశ్వరయ్య, విశ్వనాథ్, విష్ణువర్ధన్, శ్యాంసుందర్ నాయుడు, సాయినాథ్, ఆకుల సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

– ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

వల్లూరు: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సారధ్యంలోని ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రధాన ధ్యేయంగా గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం తీసుకువచ్చిందని.. ప్రభుత్వమే మీ ఇంటి ముంగిటకు వచ్చిందని.. మీ సమస్యలుంటే చెప్పండి పరిష్కరిస్తామని కమలాపురం ఎమ్మెల్యే పీ రవీంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తోల్ల గంగనపల్లె గ్రామ సచివాలయ పరిధిలోని తోల్ల గంగనపల్లె, కుముద్ బెన్ జోషి నగర్, నల్లపురెడ్డి పల్లె గ్రామాలలో సోమవారం జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికీ తిరిగి అమ్మా బాగున్నావా, అన్నా బాగున్నావా అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ .. ఈ మూడేళ్ల పాలనలో ప్రభుత్వం ఆయా కుటుంబాలకు అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. అర్హత వుండి ఏవైనా పథకాలు అందకున్నా, ఏవైనా ఇతర సమస్యలు వున్నా తెలపండి .. అధికారులందరితో కలిసి ప్రభుత్వమే మీ ముంగిట నిలిచింది. వాటిని పరిష్కరిస్తామని ఆయన ప్రజలకు భరోసా ఇస్తూ వీలైన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తూ ముందుకు సాగారు. తోల్ల గంగనపల్లె గ్రామంలో కొన్ని వీధుల్లో సీసీ రోడ్లు వేయాలని, డ్రైనేజీ నిర్మించాలని ప్రజలు కోరగా వాటిని మంజూరు చేస్తామని ఆయన వారికి హామీ ఇచ్చారు. నల్లపురెడ్డిపల్లెలో స్థానిక నేతల ఆధ్వర్యంలో క్రేన్‌తో భారీ గజ మాలను వేసి ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి , జడ్పీటీసీ వెంకట సుబ్బయ్య, వైఎస్ఆర్‌సీపీ నేతలు శివ కుమార్ రెడ్డి, ఇందిరెడ్డి శంకర్‌రెడ్డి, చంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, అయవారురెడ్డి, సుదర్శన్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, ఓబుల్‌రెడ్డి, ఎంపీడీవో జుబేద, తహశీల్దార్ అమరేశ్వరి, ఈవో పీఆర్‌డీ ప్రసాద్, ఎంఈవో లిల్లెమ్మ, ఏవో సాయి జ్యోతి, ఏఈలు ప్రతాప్‌రెడ్డి, పవన్, ముజీబ్, ఏపీఎం శైలజ, అధికారులు పాల్గొన్నారు.



వల్లూరు మండలం తోల్ల గంగనపల్లెలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

నేటి నుంచి మొబైల్ ఆధార్ కేంద్రాలు

వల్లూరు: మండలంలో మంగళవారం నుండి మొబైల్ ఆధార్ కేంద్రాల ద్వారా సేవలను అందించడం జరుగుతుందని ఎంపీడీఓ జుబేద ఒక ప్రకటనలో తెలిపారు. 7, 8 వ తేదీలలో తప్పెట్ల గ్రామ సచివాలయంలో , 9 న వల్లూరు ఎంపీపీ స్కూల్‌లో, 10 న వల్లూరు గ్రామ సచివాలయంలో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేసి సేవలందించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో ఆధార్ కార్డులు జారీ చేయుట, ఆధార్ కార్డులో చిరునామా , ఫోటో మార్పు చేయుట, ఆధార్ కార్డును ఫోన్ నంబర్‌కు లింక్ చేయడం, వేలిముద్రలు అప్‌లోడ్ చేయడం, డాక్యుమెంట్‌లను అప్‌లోడ్ చేయడం వంటి సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ తెలిపారు.

అందరి సహకారంతో అభివృద్ధి



మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సావిత్రి

మైలవరం (జమ్మలమడుగు రూరల్): పాలకవర్గం, ప్రజల సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేస్తానని మైలవరం మండల ఎంపీపీ చేరెడ్డి సావిత్రి అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో మండల సర్వ సభ్య సమావేశం ఎంపీడీఓ వై రామచంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సావిత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలను అమలు చేస్తున్నారన్నారు. రాబోవు వేసవి కాలం దృష్టిలో పెట్టుకుని అధికారులు ఎక్కడా కూడా తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలని అధికారులకు సూచించారు. మండలంలోని కర్మలవారిపల్లె గ్రామంలో కరెంట్ సమస్య ఉందని, మండలంలో విద్యుత్ స్తంభాలు అవసరం ఉన్నాయని అధికారులు సమస్య లేకుండా చూడాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మార్కెట్ యార్డ్ చైర్మన్ రమణారెడ్డి, డిప్యూటి తహశీల్దార్ రూపేష్, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో ప్రజల వద్దకే పథకాలు

– ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మైలవరం (జమ్మలమడుగు రూరల్): సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజల ముంగిటకే అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం వేపరాల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు. మండలంలోని కర్మలవాని పల్లె గ్రామంలో కరెంట్ సమస్య ఉందని ప్రజలు తెలపడంతో వెంటనే అధికారులతో మాట్లాడి సమస్య రాకుండా చూడాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టడం వల్ల ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి అవకాశం కలిగిందన్నారు. రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ ప్రవేశపెట్టి ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా తమ గ్రామాల్లోనే సమస్యలు పరిష్కరించుకునే అవకాశం జగనన్న కల్పించారని ఆయన కొనియాడారు. ఏపీలో జగనన్న ప్రవేశపెట్టిన పథకాలు ఇతర రాష్ట్రాల పాలకులు చూసి వారి రాష్ట్రాల్లో అమలు చేయాలని ప్రయత్నాలు చేయడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సావిత్రి, ఎంపీటీసీలు అలిశెట్టి కుమారు, శ్రావణి, ఎంపీడీఓ వై. రామచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ధన్నవాడ మహేశ్వరరెడ్డి, శివ గుర్విరెడ్డి, చేరెడ్డి చెన్నకేశవరెడ్డి, సుంకిరెడ్డి, ఆంజనేయులు, విష్ణు, యర్రబోలు భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలు గురించి మహిళకు తెలియజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

వైద్యసేవలు అందుబాటులోకి తెస్తాం

జమ్మలమడుగు: పట్టణ ,గ్రామీణ ప్రాంత వాసులకు వైద్య సేవలను మరింత పెంచేవిధంగా హెల్త్ కేంద్రాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీసుకువచ్చారని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రూ. 80 లక్షలతో ముద్దనూరు రోడ్డులోని సాయిబాబా ఆలయం పక్కన నూతన అర్బన్ హెల్త్ సెంటర్ భవనం ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మతోపాటు, వైస్ చైర్మన్లు పోరెడ్డి రామలక్ష్మీ, సింగరయ్యలతో కలిసి భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌన్సిలర్లకు, ఇతర నాయకులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్‌కుమార్, మార్బల్ శ్రీను, లక్షుమయ్య, పోరెడ్డి మహేశ్వరరెడ్డి, కౌన్సిలర్లు లక్ష్మీపుల్లమ్మ, పోచిరెడ్డి పాల్గొన్నారు.

విద్యతోనే పేదరికం దూరం

– సమగ్రశిక్ష జిల్లా ప్రాజెక్టు అధికారి ప్రభాకర్‌రెడ్డి

కడప ఎడ్యుకేషన్: సమాజంలో పేదరికాన్ని ఎదుర్కోవాలంటే చదువే ప్రధాన మార్గమని ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని సమగ్రశిక్ష జిల్లా ప్రాజెక్టు అధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. సోమవారం కడప జయనగర్‌కాలనీ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులతో సమావేశమయ్యారు. పరీక్షలంటే భయాన్ని పొగొట్టేందుకు మోటివేషన్ క్లాసును నిర్వహించి వారిలో మనో ధైర్యంతోపాటు వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి పాఠశాలలో పాటు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని కృషి పట్టుదలతో నిరంతరం పోరాటం చేయాలన్నారు. కష్టపడకుండా ఏది మన సొంతం కాదన్నారు. ప్రతి విషయాన్ని పాజిటివ్‌గా తీసుకుని ముందుకు నడవాలన్నారు. ఎంఈఓ పాలెం నారాయణ మాట్లాడుతూ కడప మండల వ్యాప్తంగా 5900 మంది విద్యార్థులు ఈ సంవత్సరం పదవ తగరతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్నారన్నారు. విద్యాశాఖ ద్వారా వందశాతం పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించే దిశగా ఇలాంటి కార్యక్రమాలకు నాంది పలుకుతున్నామన్నారు.

సింహ వాహనంపై శ్రీరంగనాథుడు



పులివెందుల టౌన్ : పట్టణంలోని పూలంగళ్ల సర్కిల్ వద్ద ఉన్న శ్రీరంగనాథ కాంప్లెక్స్‌లో నిర్వహించే బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు సోమవారం శ్రీరంగనాథుడు సతీసమేతుడై రాత్రి సింహవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణ పురవీధులైన మెయిన్ బజార్, ముత్యాల వారి వీధి, గాడిచర్ల వీధి, అమ్మవారిశాల మీదుగా స్వామివారి ఊరేగింపు జరిగింది. మంగళ వాయిద్యాల నడుమ స్వామివారు వస్తుంటే భక్తులు పూజా ద్రవ్యాలు కాయ కర్పూరాలను సమర్పించి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణరాజేష్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఉభయదారులచే ప్రత్యేక పూజలు చేయించారు. కార్యక్రమంలో ఆలయచైర్మన్ సుధీకర్‌రెడ్డి, ఈఓ రమణ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దగ్గరుండి పర్యవేక్షించారు. బ్రహ్మోత్సవ ప్రాంగణంలో భజన బృందం భక్తి గీతాలను ఆలపించారు. ఎంతో వైభవంగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలను భక్తులు పెద్దసంఖ్యలో హాజరై దేవదేవున్ని దర్శించుకున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం



ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న వైఎస్ భాస్కర్‌రెడ్డి

పులివెందుల రూరల్ : ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వైఎస్ భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక భాకరాపురంలోని వైఎస్ జగన్ క్యాంపు కార్యాలయంలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టారు. అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ఆయన ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. మహిళలు, వృద్ధులు, కార్యకర్తలు తమ సమస్యలను ఆయనకు విన్నవించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పులివెందుల రూరల్ : పులివెందుల పట్టణంతో పాటు మండల పరిధిలోని పలు ప్రాంతాలలో మంగళవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈలు జగదీశ్వర రెడ్డి, మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 11కె.వి విద్యుత్ సబ్‌స్టేషన్లలో మరమ్మతుల కారణంగా పట్టణంలోని పార్నపల్లె రోడ్డు, ఉలిమెల్ల రోడ్డు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. అలాగే మండల పరిధిలోని ఎర్రంరెడ్డిపల్లె, ఉలిమెల్ల, ఎర్రిపల్లె, నల్లగొండువారిపల్లె, అచ్చివెల్లి గ్రామాలలో కూడా విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని వారు కోరారు.

డ్వాక్రా సంఘాలు బలోపేతమయ్యేలా చర్యలు

– మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్

పులివెందుల రూరల్ : డ్వాక్రా సంఘాలు బలోపేతమయ్యేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ఆర్పీలకు సూచించారు. సోమవారం స్థానిక మెప్మా కార్యాలయంలో సీఓలు, ఆర్పీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు వార్డులలో ఉన్న డ్వాక్రా సంఘాల గ్రూపులతో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. డబ్బులు సక్రమంగా చెల్లించని వారితో సమావేశం నిర్వహించి డబ్బులు సక్రమంగా కట్టే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సీఓలు హరిత, నాయుడు, ఆర్పీలు అరుణ కుమారి, దేవి, టీఎల్ఎఫ్ ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతన్నలూ.. పేర్లు నమోదు చేసుకోండి

కమలాపురం: రబీ 2022–23 సీజన్ లో బుడ్డ శనగ, మినుము పంటలు సాగు చేసిన రైతులు కొనుగోళ్ల కోసం సంబంధిత ఆర్‌బీకేలలో పేర్లు నమో దు చేసుకోవాలని ఏడీఏ నరసింహారె డ్డి తెలిపారు. సోమవారం ఆయ న కమలాపురం మండలం టి.చదిపిరాళ్ల గ్రామ సచివాలయంలో బుడ్డ శగన, మినుము పంటల కొనుగోళ్ల కోసం రైతులు పేర్లు నమోదు చేసే కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఆయన మా ట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు రైతులు తమ ఉత్పత్తులు విక్రయించుకునేందుకు ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్ తో ఆర్‌బీకేలకు వెళ్లి బయోమెట్రిక్ లేదా ఓటీపీ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, వీఏఏలు పాల్గొ న్నారు.

వల్లూరు: రైతులు రబీలో సాగు చేసిన బుడ్డ శనగ, మినుము పంటల ఉత్పత్తులను మద్దతు ధరతో ప్రభుత్వానికి అమ్మడానికి గానూ తమ పేర్లను నమోదు చేసుకోవాలని కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు ఏపీ నరసింహారెడ్డి అన్నారు. మండలంలోని లేబాక రైతు భరోసా కేంద్రంలో జరుగుతున్న నమోదు కార్యక్రమాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రభు త్వ కనీస మద్దతు ధరకు పంటను అమ్మాలనుకునే రైతులు తమ ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్ తీసుకుని సంభంధిత రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి బయోమెట్రిక్ లేదా ఓటీపీ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని అన్నారు. ఏపీ మార్క్‌ఫెడ్ వారు డీసీఎంఎస్ ద్వారా రైతుల నుండి కొనుగోళ్లు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ సాయి జ్యోతి, వీపీఏలు, రైతులు పాల్గొన్నారు.

ముద్దనూరు: ప్రస్తుత రబీసీజనులో సాగుచేసిన శనగ, మినుము పంటలకు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందని, దీనికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతున్నదని మండల వ్యవసాయాధికారి వెంకట కృష్ణారెడ్డి సోమ వారం తెలిపారు. ప్రభుత్వానికి ఈ పంటలను అమ్ముకునే రైతులందరూ రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన సూచించారు.

సింహాద్రిపురం : 2022–23 సంవత్సరంలో సింహాద్రిపురం, తొండూరు మండలాల్లో శనగ, మినుము పంటలు సాగు చేసిన రైతులు తమ పరిధిలోని ఆర్‌బీకేలలో పేర్లు నమోదు చేసుకోవాలని మార్కెట్ యార్డు చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన సింహాద్రిపురం వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయంలో మార్కెట్ యార్డు చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి వైస్ చైర్మన్ నాగేశ్వరరెడ్డితో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రంలో రైతులు పేర్లు నమోదు చేసుకున్న తర్వాత శనగ పంట దిగుబడి కొనుగోళ్లను మొదలు పెడతామన్నారు. ప్రభుత్వం క్వింటా శనగ రూ.5,335 , అలాగే మినుములు క్వింటా రూ.6,600 ధర నిర్ణయించిందన్నారు.



కమలాపురం: బయోమెట్రిక్ ద్వారా పేర్లు నమోదు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ నరసింహారెడ్డి

వెల్లాల ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు

ప్రొద్దుటూరు : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన రాజుపాళెం మండలంలోని చెన్నకేశవ, సంజీవరాయ, భీమలింగేశ్వరస్వామి ఆలయాల పునఃనిర్మాణానికి రూ. 2.90 కోట్లు మంజూరు చేస్తూ దేవదాయశాఖ కమిషనర్ డాక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ గత శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ఆలయాల్లో వెల్లాల ఆలయం ఒకటిగా ఉంది. ఆలయ ప్రాశస్త్యాన్ని గుర్తించిన ఎమ్మెల్యే ఈ విషయంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో మాట్లాడి నిధులు మంజూరు చేయించారు. తొలి విడతగా రూ.2.90 కోట్లు మంజూరయ్యాయని, రెండో విడతగా మళ్లీ రూ.2.90 కోట్లు మంజూరు చేస్తుందని, మొత్తం రూ.5.90 కోట్లతో ఆలయానికి నూతన శోభను సంతరించుకోనుంది.

భక్తిశ్రద్ధలతో ఉరుసు



ప్రార్థనలలో ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా

కడప కల్చరల్ : కడప నగరం రవీంద్రనగర్‌లోని హజరత్ గౌస్ సర్‌సమద్ ఖాద్రీ 184వ ఉరుసును సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దర్గా పీఠాధిపతి సజ్జాద నషీన్ సయ్యద్‌షా ఇలియాస్‌బాషా ఖాద్రీ ఇంటి నుంచి ఫకీర్ల మేళతాళాలు, విన్యాసాల మధ్య గంధం కలశాన్ని దర్గాకు చేర్చారు. అనంతరం ప్రార్థనలు నిర్వహించి గంధాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మాట్లాడుతూ దేశంలో శాంతి సామరస్యం వెలుగొందాలని, ప్రజలంతా అన్నదమ్ముల్లా ఆత్మీయంగా జీవించాలని సూచించారు. మంగళవారం తహలీల్ ఫాతెహా, ముషాయిరా ఉంటాయని దర్గా కమిటీ సభ్యులు వివరించారు.

ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రార్థనలు

ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజద్‌బాషా ఈ ఉరుసు ఉత్సవాల్లో పాల్గొని చాదర్ సమర్పించారు. గంధం సమర్పణలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మాషక్ బోర్డు చైర్మన్ జకావుద్దీన్ సాహెబ్, స్థానిక కార్పొరేటర్లు ప్రార్థనల్లో పాల్గొని ఫాతెహా చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఘనంగా పెద్దమ్మ తల్లి వార్షికోత్సవం

ప్రొద్దుటూరు : మండల పరిధిలోని తాళ్లమాపురం గ్రామంలో పెద్దమ్మతల్లి వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. చీమల మురళీకృష్ణ ప్రసాద్‌రెడ్డి, పవన్‌కుమార్ రెడ్డి, రాజమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను నిర్వహించారు. అర్చకుడు పవన్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం అమ్మవారికి విశేష అభిషేకాలు, అర్చనలు చేసి సుందరంగా అలంకరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.



ప్రత్యేక అలంకరణలో పెద్దమ్మ తల్లి

పిల్లల ఆరోగ్య స్థితి కోసమే స్కానింగ్



మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ శాంతికళ

జమ్మలమడుగు: గర్భవతిగా ఉన్న మహిళ కడుపులో ఉన్న శిశువు పరిస్థితిని అంచనా వేయడం కోసం మాత్రమే స్కానింగ్ చేసుకోవాలని కాని ఆడ, మగ అని లింగనిర్ధారణ కోసం కాదని ఆర్డీఓ జి.శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయ ఛాంబర్‌లో స్త్రీ శిశు సంక్షేమ, వైద్యారోగ్యశాఖల అధికారులతో బేటి బచావో.. బేటి పడావో, లింగ నిర్ధారణ నిషేధంపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్ల అని అబార్షన్లు చేయించడం చట్టరీత్యానేరం అన్నారు. అనంతరం డిప్యూటి డీఎంహెచ్ఓ శాంతికళ మాట్లాడుతూ ఒక ఏడాది వయసు ఉన్న బిడ్డల తల్లులకు ఇకపై ఫోన్‌ల ద్వారా ఆరోగ్య సేవలను అందించడం జరుగుతుందన్నారు. భారత ప్రభుత్వం గర్భవతులకు, ఏడాది వయసు ఉన్న బిడ్డల తల్లులకు కిల్కారీ ఆరోగ్య సేవలను ప్రారంభించారన్నారు. ప్రతి వారం 01244 8800 నంబర్ ద్వారాఫోన్ నంబర్‌లు నమో దు చేసుకున్న గర్భవతులకు బిడ్డల తల్లులకు ఫోన్‌లు చేసి వారికి ఆరోగ్య సేవలను అందించడం జరుగుతుందన్నారు. పిల్లలకు సకాలంలో టీకాలను వేయించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగరాజు, రాజేశ్వరి, శ్రీనివాసులు ఎన్ఎస్‌ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

బ్యూటీ పార్లర్ మేనేజ్‌మెంట్‌లో ఉచిత శిక్షణ

కడప కార్పొరేషన్: కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో బ్యూటీ పార్లర్ మేనేజ్‌మెంట్ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ ఎన్. నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 18–45 ఏళ్లలోపు ఉన్న గ్రామీణ ప్రాంత నిరుద్యోగ మహిళలు ఈ శిక్షణకు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తిగల వారు తిరుపతి రోడ్డులో గరల్స్ ఐటీఐ పక్కనున్న తమ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 9440905478, 6302833546 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.